## క్లుప్తంగా

### ‘దిశ’ వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షురాలిగా సుజాత

**అశ్వాపురం:** దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ మండల అధ్యక్షురాలుగా మండల పరిధిలోని అమెర్ద గ్రామానికి చెందిన కాపుల సుజాతను నియమించారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ వెంకటేశ్వరరాజు, వైస్ చైర్మన్ కళ్యాణి, జిల్లా అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ చేతుల మీదుగా సుజాత నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ... మహిళలకు అండగా ఉండి సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు.

### చర్యలు తీసుకోవాలి

**దుమ్ముగూడెం:** ఏజెన్సీలో పత్తి, ధాన్యం పెట్టుబడులు పట్టే గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి తాటి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తుడుందెబ్బ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గిరిజనులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ గిరిజనులను మోసం చేస్తూ గిరిజనేతరులు తక్కువ ధరకు పంటలను కొనుగోలు చేస్తున్నారని తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, మురళి, రవి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### వృద్ధురాలికి చేయూత

**అశ్వాపురం:** మండల పరిధిలోని తుమ్మలచెరువు పంచాయతీలో రామవరం గ్రామానికి చెందిన వృద్ధురాలు సుశీలమ్మ పూరిల్లు దగ్ధమై నిరాశ్రయురాలు కావడంతో శుక్రవారం కాంగ్రెస్ పినపాక నియోజకవర్గ నాయకుడు బట్టా విజయ్‌గాంధీ ఆధ్వర్యంలో వృద్ధురాలికి బియ్యం, నిత్యావసర వస్తువులు, కొంత నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడకం రామయ్య, చాప ముత్తయ్య, మడకం శ్రీను, కోరెం నరసింహారావు, మడకం రాజేష్, నాగేంద్రబాబు, రవి, వెంకటేష్, పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### ‘మన ఊరు-మన బడి’తో అభివృద్ధి

**అశ్వాపురం:** మన ఊరు-మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేటు పాఠశాలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని సర్పంచ్ మర్రి మల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోని మొండికుంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తరగతి గదికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఉపసర్పంచ్ సుధీర్, ఎంపీటీసీ కమటం నరేష్, పంచాయతీ కార్యదర్శి సైదులు, మాజీఎంపీపీ మల్లారెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ ఈశ్వర్, హెచ్ఎం కనకలక్ష్మి పాల్గొన్నారు.

### గ్రామీణ వైద్యుల సహాయ సంఘం కమిటీ ఎన్నిక

**అన్నపురెడ్డిపల్లి:** మండల కేంద్రంలోని అంకమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం గ్రామీణ వైద్యుల సహాయ సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు సమక్షంలో మండల అధ్యక్షుడిగా రహీం, ప్రధానకార్యదర్శిగా పి.నాగరాజు, జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వాహిద్, ఉపాధ్యక్షుడు రంగారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్య సహాయకులు చెన్నారావు, మీరా, అనూష పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టండి

**చండ్రుగొండ :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఎం మండల కార్యదర్శి అవులూరి రామిరెడ్డి పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాసంఘాల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న, ఛలోఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పెద్దిని వేణు, గోపాల్, భూపాల్, బన్నే సత్యం, విప్పర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

**చర్ల:** మండలంలోని దానవాయిపేటలో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో రెండు పూరిళ్లు దగ్ధం కాగా బాధిత కుటుంబాలకు భద్రాచలంలోని నృసింహ సేవా వాహిని సంస్థ సభ్యులు శుక్రవారం ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి, సలహాదారులు శ్రీధర్‌స్వామి, సభ్యులు సతీష్, ఫణి, చర్ల మండల నృసింహ సేవా వాహిని ఇన్‌చార్జ్ కూరపాటి లీలాంజనేయవర్మ పాల్గొన్నారు.

### కల్యాణానికి సర్వం సిద్ధం

**బూర్గంపాడు:** పవిత్ర గోదావరి నదీతీరంలో ఇరవెండి గ్రామంలోని సంతాన వేణుగోపాల స్వామి తిరు కల్యాణానికి ముమ్మరంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయానికి రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. పురాతన ఆలయంలోని ధ్వజస్తంభాన్ని 6న పునఃప్రతిష్ఠ చేయనున్నారు. కల్యాణోత్సవ ఏర్పాట్లను తాళ్లూరి ట్రస్ట్ వ్యవస్థాపకులు తాళ్లూరి పంచాక్షరయ్య, తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, సర్పంచ్ కొర్సా లక్ష్మి, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావులు పర్యవేక్షిస్తున్నారు.

# గ్యాస్ ధరలు పెంచి భారం మోపొద్దు


మణుగూరు రూరల్: నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, నాయకులు


అశ్వాపురం: ప్రధాన రహదారిపై వంటా వార్పు..


అన్నపురెడ్డిపల్లిలో..


ములకలపల్లిలో..


దమ్మపేటలో..


అశ్వారావుపేట: నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు


భద్రాచలం: అంబేడ్కర్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు


దుమ్ముగూడెం: దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు


చండ్రుగొండలో..

### బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారం మోపడం సరికాదని పలువురు వక్తలు అన్నారు. కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. ఈ మేరకు ప్రధాన రహదారులపై ర్యాలీలు, కట్టెల పొయ్యిలు పెట్టి వంటావార్పు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


బూర్గంపాడులో..


న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో..

### ఉద్యమంలా మొక్కలు నాటే కార్యక్రమం


మొక్క నాటుతున్న రాజశేఖర్ గౌడ్

**అన్నపురెడ్డిపల్లి:** ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ రూపొందించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌తో మొక్కలు నాటే కార్యక్రమం ఉద్యమంలా చేపట్టినట్లు ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, గ్రీన్‌ఇండియా ఛాలెంజ్ ఖమ్మం కో-ఆర్డినేటర్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆయన మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఆలయ మేనేజర్ రమణ, కేసగాని నరసింహారావు, కేసగాని వెంకట్ , కృష్ణ, వాసు పాల్గొన్నారు.

### పెండింగ్ బోనస్ చెల్లించాలి

**ములకలపల్లి :** 2016 నుండి పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్‌ను వెంటనే చెల్లించాలని తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బోనస్ విడుదల చేయాలని కోరుతూ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రదర్శన నిర్వహించి, ఎఫ్ఆర్ఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ మండల కార్యదర్శి మాళోతు రావూజా, తేజావత్ జగ్గు, గడ్డం వెంకటేశ్వర్లు, రాజా ఎల్లయ్య పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమానికి పెద్ద పీట


మొక్క నాటుతున్న జీఎం

**మణుగూరుటౌన్:** సింగరేణిలో యాజమాన్యం కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. శుక్రవారం మణుగూరు ఏరియా సీహెచ్‌పీలోని నూతన భవన సముదాయాన్ని, కార్మికుల విశ్రాంతి భవనాన్ని ప్రారంభించి ప్రసంగించారు. మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓసీకి అనుబంధంగా పనిచేస్తూ ఏర్పాటు చేసిన కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నూతన భవన సముదాయాన్ని రెస్టు షెల్టర్స్‌లను కార్మికుల కోసం ఏర్పాటు చేశామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా మణుగూరు పీకే ఓసీల్లోని డంపింగ్ యార్డుల్లో విస్తృతంగా మొక్కలు నాటించి వాటిని సంరక్షించిన ఓసీ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో ఏరియా అధికారులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా మణుగూరు ఓసీ ప్రాంజెక్టు అధికారి శ్రీనివాసచారి, ఏజీఎం సివిల్ ధనసిరి వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు ఇంజనీర్ రవీందర్, మేనేజర్ బి. రాజేశ్వరరావు, ఇన్‌చార్జ్ కిషన్‌రామ్, ఇంజనీర్లు పాల్గుణచారి, సురేష్, పవన్, సూపరింటెండెంట్ ఎస్.వెంకటేశ్వరరావు, గుర్తింపు సంఘం నాయకులు ఇంతియాజ్‌పాషా, విద్యాసాగర్, ఖాదర్‌బాబు, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి పోరాటం

**మణుగూరుటౌన్:** మణుగూరు మున్సిపాలిటీలోని గడపగడపకు సీపీఐ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం పోరాడుతుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.అయోధ్య అన్నారు. శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని సీపీఐ నిర్వహిస్తున్న ప్రజా పోరుయాత్రను అన్నారం గ్రామంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. డ్రైయినేజీలు లేక మురికి నీరు వెళ్లడానికి వీలు లేకుండా ఉందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సీపీఐ ఈపాదయాత్ర కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు ఆర్ లక్ష్మినారాయణ, సీపీఐ మండల కార్యదర్శి జంగం మోహన్‌రావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సొందే కుటుంబరావు, జిల్లా సమితి సభ్యుడు అక్కి నర్సింహారావు, ఎస్‌కే.సర్వర్, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు తోట రమేష్, ఎంపీటీసీలు కామిశెట్టి రామారావు, పాయం లక్ష్మయ్య, సర్పంచ్‌లు బాడిశ సతీష్, మాజీ ఎంపీపీ ఏడారి రమేష్, పట్టణ సహాయ కార్యదర్శి చింతల దశరథం, ఏస్వీ నాయుడు, రాజబాబు, భిక్షం, మంగి వీరయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, కోటి, వీరమల్లు, రాములు, బాబు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

### దాడి ఘటనపై విచారణ

**ములకలపల్లి :** సీతారాంపురం జీపీ పరిధిలో రెండు రోజులుగా వరుసగా జరిగిన దాడి ఘటనలపై పోలీసులు విచారణ చేపట్టారు. పాతూరు శివారులో ఆదివాసీ జేఏసీ నాయకుడు ఊకే ముక్తేశ్వరరావుపై గురువారం గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసిన విషయం విదితమే. ప్రమాదంలో గాయపడ్డ ముక్తేశ్వరరావును స్థానిక పోలీసులు పాల్వంచ ఏరియా ఆస్పత్రికి తరలించి, వైద్య చికిత్సలు అందించారు. ఈ క్రమంలో ఇరు ఘటనలపై పాల్వంచ సీఐ మేడేపల్లి నాగరాజు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టినట్లు తెలిసింది. పరస్పర దాడులు, వాటి వెనుకదాగున్న విషయాలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. సీఐ నాగరాజును వివరణ కోరగా, ఇరుపక్షాలు ఫిర్యాదు చేశారని, సమగ్ర విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

### ఆలయ కమిటీ చైర్మన్‌గా గిరిజనులే ఉండాలి

**అశ్వారావుపేట:** అశ్వారావుపేట మండలం 1/70 ప్రాంతంలోని వినాయకపురం చిలకల గండి ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్‌గా గిరిజనులనే నియమించాలని ఆదివాసీ గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాయం దుర్గారావు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కోరారు. శుక్రవారం అశ్వారావుపేటలో ఎమ్మెల్యేను కలిసిన దుర్గారావు వినతిపత్రం అందజేశారు. 1/70 చట్టానికి విరుద్ధంగా సమీప గ్రామాల గిరిజనులకు తెలియజేయకుండా రహస్యంగా గిరిజనేతరులను నియమిస్తూ వస్తున్నారని, కొత్తగా మరో గిరిజనేతర వ్యక్తిని నియమించినట్లు వారి దృష్టికి వచ్చిందన్నారు. ఈ నియామకాన్ని రద్దు చేసి గిరిజనులనే నియమించాలని కోరారు. పూనెం వెంకటస్వామి, టీఎస్ రాము, వీ ముత్తయ్య పాల్గొన్నారు.

### కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**దమ్మపేట:** కల్యాణలక్ష్మి పథకంలో మంజూరైన 51 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చెక్కుల అందజేశారు. స్థానిక తహసీల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడారు. 14 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, వైఎస్ ఎంపీపీ దారా మల్లికార్జున్‌రావు, సర్పంచ్ చిన్న వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ దారా యుగంధర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్వరరావు, తహసీల్దార్ స్వామి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

### దగ్ధమవుతున్న అడవులు


సింగరేణి పాఠశాల ఎదుట దగ్ధమవుతున్న అడవి

**మణుగూరుటౌన్:** అడవుల సంరక్షణకు అనేక రకాల చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకునే అటవీశాఖ అధికారులు ఒక పక్క మణుగూరు పట్టణ పరిసర ప్రాంతాల్లోను ఫారెస్టు కార్యాలయానికి కూతవేటు దూరంలో అడవి దగ్ధమవుతున్నా పట్టించుకోవడం లేదు. అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఇక్కడ కాలుతున్న అడవులను చూస్తే తెలుస్తుంది. మండలంలోని పీవీ కాలనీ రైల్వేగేట్ సమీపంలోను, సింగరేణి పాఠశాల ఎదురుగా ఉన్న అటవీప్రాంతం అగ్నికి ఆహుతి అవుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఎవరైనా వంట చెరుకు కోసం కర్రలు తెచ్చుకుంటే పట్టుకునే ఫారెస్టు అధికారులు ఈవిధంగా అడవి కాలిపోతుంటే ఏమిచేస్తున్నారని ప్రజులు విమర్శిస్తున్నారు. వేసవిలో అడవులు కాలకుండా అనేక రకాల చర్యలు తీసుకుంటున్నామని ప్రజల్లో అవగాహన పెంచుతున్నామని చెప్పే అధికారులు ఈ విధంగా పట్టణ ప్రాంతంలోనే కాలుతుంటే ఏం చేస్తున్నారంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

### ధ్వజస్తంభం ఊరేగింపు


ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

**బూర్గంపాడు:** ఇరవెండిలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఈ నెల 6వ తేదీన ప్రతిష్ఠాపన చేయనున్న ధ్వజస్తంభాన్ని శుక్రవారం గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్ట్ వ్యవస్థాపకులు తాళ్లూరి పంచాక్షరయ్య, సర్పంచ్ కొర్సా లక్ష్మి, మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లూరిపల్లి వంశీకృష్ణ, మాడపాటి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

### సంప్రదాయంగా చెన్నారాయుడు సేవ


జ్ఞాపికలను ఊరేగిస్తున్న భక్తులు

**చండ్రుగొండ :** ఆదివాసీల ఆరాధ్యదైవం చెన్నారాయుడు సేవను మండలంలోని సీతాయిగూడెం గ్రామంలో శుక్రవారం సంప్రదాయంగా నిర్వహించారు. జ్ఞాపికలను ఊరేగించి గ్రామంలో ఊరేగించారు. అనంతరం ఆదివాసీ సాంప్రదాయం ప్రకారం పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు చెప్పాల వెంకటేశ్వరరావు, ముద్దుల రాఘవులు, గణాసారులు వెంకటమ్మ, లాలమ్మ, గుర్రం వెంకన్న, వెంకటమ్మ, పుల్లమ్మ, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కాక మహేష్ పాల్గొన్నారు.

### సెల్ టవర్ నిర్మాణ పనులు ఆపించండి


వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

**భద్రాచలంటౌన్:** భద్రాచలం పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణ పనులను ఆపించాలని కోరుతూ కాలనీ వాసులు శుక్రవారం ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు వినతి పత్రం అందజేశారు. గతంలో కరోనా, గోదావరి వరదలతో కాలనీ వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని మళ్లీ ఇళ్ల మధ్యలో సెల్ టవర్‌తో గర్భిణులు, చిన్నపిల్లలు ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తుతాయని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, భోగాల శ్రీనివాస్‌రెడ్డి, సతీష్, వెంకటేష్, తరుణ్‌మిత్ర, రాము, రమణ, రమాదేవి, కళావతి, జయంతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి


పతకాలు సాధించిన విద్యార్థులతో ఎమ్మెల్యే

**భద్రాచలంటౌన్:** భద్రాచలం ఏజెన్సీలోని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి భద్రాద్రికి జాతీయ స్థాయితో గుర్తింపు తీసుకురావాలని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. ఇటీవలే జరిగిన స్టేట్ లెవల్ కరాటే చాంపియన్‌షిప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన మైనార్టీ గురుకుల విద్యార్థులను ఆయన అభినందించారు. విద్యార్థులు పతకాలు సాధించడంతో ప్రముఖ పాత్ర వహించని కరాటే మాస్టర్ ముత్తును ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, భోగాల శ్రీనివాస్‌రెడ్డి, సతీష్, వెంకటేష్, తరుణ్‌మిత్ర, రాము, ప్రసాద్, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వానపాముల ప్రాధాన్యతపై శిక్షణ


శిక్షణకు హాజరైన రైతులు, కళాశాల సిబ్బంది

**అశ్వారావుపేట:** వ్యవసాయంలో వానపాముల ప్రాధాన్యతపై అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల సేద్య విభాగ బృందం ముల్కలపల్లి మండలం జగన్నాథపురంలో ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఐకార్- ఎస్సీ సబ్‌ప్లాన్‌లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని రైతులకు వానపాముల తయారీ, వ్యవసాయంలో వానపాముల ఎరువు పోషించే కీలకపాత్రను డాక్టర్ పావని వివరించారు. శిక్షణ అనంతరం రైతులకు మామిడి మొక్కల అంట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల సిబ్బంది డాక్టర్ కాడా సిద్ధప్ప, డాక్టర్ నాగాంజలి, ఎంపీటీసీ సున్నం సుశీల, గ్రామ కోఆర్డినేటర్ రాంబాబు, సర్పంచ్ శేషగిరి, ఏఈవో బీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### మణుగూరు ఏరియాలో లారీలకు లోడింగ్ పెంచాలి

**మణుగూరుటౌన్:** మణుగూరు ఏరియాలోని లారీలకు సింగరేణి లోడింగ్ పెంచాలని తెలంగాణ ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగాకాంతారావు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావును కలిసి లోడింగ్ సరిగా లేక పడుతున్న ఇబ్బందులు తెలిపారు. వారి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే రేగా కాంతారావు సింగరేణి అధికారులతో లారీ ఒనర్స్‌లో కలిసి ఇల్లెందు గెస్ట్‌హౌస్‌లో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. మణుగూరు లారీ ఒనర్స్ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని లారీలకు లోడింగ్ పెంచాలని సింగరేణి అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం రాంచందర్, ఏస్వోటూ జీఎం డి.లలిత్ కుమార్, టీబీజీకెఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు వి.ప్రభాకర్‌రావు, లారీ ఒనర్స్ అసోసియేషన్ నుంచి సరెడ్డి రాఘవరెడ్డి, రవి, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### క్షతగాత్రులకు ‘చిట్టితల్లి’ సేవలు

**అశ్వారావుపేట:** మండలంలోని వినాయకపురం నారాయణపురం గ్రామాల మధ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారికి చిట్టితల్లి ఉచిత సేవ అంబులెన్స్ సేవలందించింది. శుక్రవారం జరిగిన ఈరోడ్డు ప్రమాదంలో నారాయణపురం గ్రామానికి చెందిన చందా నాగేశ్వరరావు, ఏల్లే హనుమంతరావు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న చిట్టితల్లి సేవాసమితి సభ్యులు తమ అంబులెన్స్‌తో ప్రథమ చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించినట్లు వ్యవస్థాపకులు వెంకటముత్యం తెలిపారు.

### దుండగులను శిక్షించాలి

**ములకలపల్లి :** ఆదివాసీ జేఏసీ నాయకుడు ఊకే ముక్తేశ్వరరావుపై దాడికి పాల్పడ్డ దుండగులను కఠినంగా శిక్షించాలని సంఘం నాయకుడు సోయం సత్యనారాయణ, బాడిసె భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఘటనకు నిరసనగా మండలకేంద్రంలో శుక్రవారం ప్రదర్శన చేశారు. బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో చేసి తహసీల్దార్ శేషగిరిరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషనల్లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.

### అటెన్షన్ ప్లీజ్

## ఆరునెలలకే పగుళ్లు



మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్‌లో ఇటీవల సీసీ రోడ్లు నిర్మించారు. అయితే, రోడ్లు నిర్మించి ఆరు నెలలు కూడా కాకముందే పగుళ్లు వచ్చాయి. సీసీ రోడ్డు నిర్మించిన సమయాన సరైన క్యూరింగ్ చేయకపోవడమే ఇందుకు కారణమనే ఆరోపణలు వస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేక కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో రోడ్డు పనికి రాకుండా పోయే ప్రమాదం ఏర్పడింది.

– మణుగూరు టౌన్

ప్రశ్నించాల్సిన అధికారి : వెంకటేశ్వరరావు, ఎంపీఓ మణుగూరు
సెల్ నంబర్ : 87902 20985